



Voice of Jagadguru

advaitam paramanandam

an e-magazine on advaita




# Jagadguru Vani అనుగ్రహ భాషణం

## సరైన మార్గంలో ఉండండి

భగవాన్ శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీత లో ఏమన్నారంటే :

యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః | స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే ||



అంటే, ఇతరులకు సరైన మార్గాన్ని చూపించగల సామర్థ్యం ఉన్నవారిని ప్రజలు అనుసరిస్తారు. శ్రేష్ఠులు ఏది ఆచరిస్తారో, దానినే సామాన్య జనులు కూడా ఆచరిస్తారు. అందువల్ల, ఉన్నత స్థానాల్లో ఉన్నవారు ఎల్లప్పుడూ ధర్మ మార్గంలోనే నడవాలి. వారు కొంచెం తడబడితే, అది ఇతరులను కూడా బాగా ప్రభావితం చేస్తుంది.

కాళిదాసు మహాకవి విరచిత రఘువంశ మహా కావ్యంలో, దిలీప చక్రవర్తి 99 అశ్వమేధ యాగాలను పూర్తి చేశాడు. వందో యజ్ఞం ప్రారంభమవుతున్నది. అది పూర్తయిన తర్వాత, అతను ఇంద్ర పదవిని పొందగలడు. కానీ దేవేంద్రునికి అది ఇష్టం లేదు, అందుకని యాగాశ్వమును బంధించినాడు. ఈ సమయంలో, దిలీప చక్రవర్తి కుమారుడైన యువరాజు రఘు మహారాజు, దేవేంద్రునితో ఇలా అంటాడు...

**పథః శ్రుతేర్దర్శయితార ఈశ్వరా మలీమసామాదదతే న పద్ధతిం ||**

"శ్రేష్ఠులు ఇతరులకు సరైన మార్గాన్ని చూపించవలసి ఉంటుంది, తమంతటతాము తప్పుడు పనులకు పాల్పడరు. వారు అలా చేయగలరా?"

కాబట్టి, ఎవరైనా ఏ స్థానంలో ఉన్నా, ధార్మిక మార్గాన్ని అనుసరించాలి. మరోవైపు, దానిని పాటించక, తనను ఎవరూ ప్రశ్నించరని భావించి తప్పుడు పనులు చేసిన వారిని ఎవ్వరూ క్షమించరు, గౌరవించరు.

ప్రతి ఒక్కరూ ఈ సత్యాన్ని గ్రహించి, హోదాతో, స్థాయి తో సంబంధం లేకుండా సన్మార్గంలో నడుస్తూ శ్రేయస్సును పొందండి.

**జగద్గురు శంకరాచార్య పరమ పూజ్యశ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి**
**శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం, శృంగేరి.**

We submit our efforts at the Lotus feet of Jagadguru Śankarācārya His Holiness Mahāsannidhānam Śrī Śrī Śrī Bhāratī Tīrtha Mahāswāmiji and Jagadguru Śankarācārya His Holiness Sannidhānam Śrī Śrī Śrī Vidhuśekhara Bhāratī Mahāswāmiji

## నమామి భగవత్పాదం - CHAPTER 20. అవతార సమాప్తి




శ్రీ శంకరులు సర్వజ్ఞ పీఠాన్ని అధిరోహించి అద్వైత సిద్ధాంత విజయానికి ప్రతీకగా నిలిచారు. అనంతరం శ్రీ శంకరులు తన శిష్యులను శృంగేరి మరియు ఇతర ప్రాంతాలకు పంపించి తాను బద్రీకి బయలుదేరారు. బద్రీలో పతంజలి పాఠశాలకు చెందిన అనుచరులకు తన సిద్ధాంతాన్ని తిరిగి బోధించారు, వారు అద్వైతాన్ని వేదాలకు నిజమైన అర్థంగా అంగీకరించారు. ఈ విధంగా, శంకరుడు శివుని అవతారమైనప్పటికీ, గోవింద భగవత్పాదుల వద్ద సత్యాన్వేషిగా తన జీవితాన్ని ప్రారంభించి, ఉపనిషత్తుల రహస్యాలలోకి లోతుగా ప్రవేశించి, అద్వైతం అనే బంగారు గనిని వెలికితీసి, గొప్ప వ్యాఖ్యానాలు మరియు ఇతర అద్వైత గ్రంథాలను రచించారు. శివానంద లహరి, సౌందర్య లహరితో సహా శివుడు, విష్ణువు, గణేశుడు, సుబ్రహ్మణ్యుడు, శారద, సరస్వతి, లక్ష్మి, నరసింహుడిపై స్తోత్రాలను కూడా రచించారు మరియు తన ముప్పై రెండవ ఏట చేరుకునే వరకు ఆచార్యుల గానే ఉన్నారు.

ఆచార్యుల వారు అప్పుడు శివుని పవిత్ర భూమి అయిన కేదారానికి వెళ్ళారు. ఆచార్యుల వారు కేదార్‌నాథ్‌లో కనుమరుగయ్యారని సంప్రదాయం చెబుతోంది. మాధవీయ శంకర విజయం అదే సంఘటనను దాని కవితా వైభవానికి తగిన విధంగా ఇలా వర్ణిస్తుంది: 'బ్రహ్మను అధిపతిగా చేసుకుని ఋషులు మరియు దేవతల సమూహం శివుని అవతార రూపాన్ని శివలోకంలో అతని పూర్వ స్థితికి తిరిగి తీసుకురావడానికి వచ్చారు. దివ్యమైన నంది వృషభం వచ్చి అతని ముందు నిలబడింది. స్తోత్రాల గానం వినబడుతుండగా, కల్ప వృక్షాల పుష్పాల వర్షానికి, ఆ గొప్ప సన్యాసి నంది వెనుక భాగంపై బ్రహ్మ మద్దతుతో అధిరోహించి, పరమ శివునిగా తన నిజమైన రూపాన్ని మార్చుకుని, తన దివ్య ధామాని కి చేరుకున్నారు.

"Namami Bhagavatpadam' - **Source: Sri Madhaviya Shankara Digvijayam by Sri Vidyaranya**

Our mail ID : info@voiceofjagadguru.com

||आत्मबोध:|| ||ātmabodha:|| తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ

अनण्वस्थूलमह्रस्वमदीर्घमजमव्ययम्।
अरूपगुणवर्णाख्यं तद्ब्रह्मेत्यवधारयेत् ॥६०॥

అనణ్వస్థూలమహ్రస్వమదీర్ఘమజమవ్యయం.
అరూపగుణవర్ణాఖ్యం తద్బ్రహ్మేత్యవధారయేత్ ..60..

సూక్ష్మముగాని, స్థూలముగాని, పొట్టిగాని, పొడవుగాని, పుట్టుకగాని, మార్పుగాని, రూపముగాని, గుణములుగాని, రంగుగాని, పేరుగాని లేని దానిని బ్రహ్మముగా తెలుసుకొనుము... 60

यद्भासा भास्यतेऽर्कादि भास्यैर्यत्तु न भास्यते।
येन सर्वमिदं भाति तद्ब्रह्मेत्यवधारयेत् ॥६१॥

యద్భాసా భాస్యతేఽర్కాది భాస్యైర్యత్తు న భాస్యతే.
యేన సర్వమిదం భాతి తద్బ్రహ్మేత్యవధారయేత్ ..61..

జీవన్ముక్తుడు, తన పూర్వ ఉపాధుల గుణత్రయ లక్షణములను వదులుకుని, సత్-చిత్-ఆనంద స్వభావం కలిగి ఉండటం వలన, పురుగు తుమ్మెదను చూచుచు, దానినే భావించుచు తుమ్మెద అయ్యినట్లు సద్రూపత్వము, చిద్రూపత్వము మొదలగు ధర్మములను నిరంతరము భావించుట వలన జీవుడు బ్రహ్మమే అగుచున్నాడు. అదియే జీవన్ముక్తి.

स्वयमन्तर्बहिर्व्याप्य भासयन्नखिलं जगत्।
ब्रह्म प्रकाशते वह्निप्रतप्तायसपिण्डवत् ॥६२॥

స్వయమంతర్బహిర్వ్యాప్య భాసయన్నఖిలం జగత్.
బ్రహ్మ ప్రకాశతే వహ్నిప్రతప్తాయసపిండవత్ ..62..

బ్రహ్మాండము అంతటినీ వెలుపల, లోపల వ్యాపించియున్న పరబ్రహ్మము, ఎర్రగా కాలిన ఇనుపగుండును వ్యాపించి, స్వయంగా ప్రకాశించు అగ్ని వలె, తనంతట తాను ప్రకాశించుచున్నది. 62

(Jagadguru shankaracharya His Holiness Sri Mahasannidhanam Sri Bharati tirtha Mahaswamigal's Tirunelveli: April 30 - May 1, 2012 Vijaya Yatra).

(Will Continue…)

Our mail ID : info@voiceofjagadguru.com

## Aparokṣānubhūtī అపరోక్షానుభూతి

अनुभूतोऽप्ययं लोको व्यवहारक्षमोऽपि सन्।

असद्रूपो यथा स्वप्न उत्तरक्षणबाधतः ॥ ५६॥

అనుభూతోఽప్యయం లోకో వ్యవహారక్షమోఽపి సన్ .

అసద్రూపో యథా స్వప్న ఉత్తరక్షణబాధతః .. 56..

స్వప్నం ఉన్నంత వరకే మన వ్యవహారాలు, అనుభూతులును, మెలుకువ రావటంతోనే అవన్నీ మాయమై పోతున్నాయి.

स्वप्नो जागरणेऽलीकः स्वप्नेऽपि न हि जागरः।

द्वयमेव लये नास्ति लयोऽपि ह्युभयोर्न च॥57॥

స్వప్నో జాగరణేఽలీకః స్వప్నేఽపి న హి జాగరః.

ద్వయమేవ లయే నాస్తి లయోఽపి హ్యుభయోర్న చ..57..

జాగృతిలో స్వప్నానుభవాలన్నీ అసత్యమై పోతాయి. అలాగే స్వప్నం లో జాగృతిలోని అనుభవాలు అసత్యమై పోతాయి. సుషుప్తిలో జాగ్రత్ స్వప్నాలు రెండూ వుండవు. రెండూ లయమై పోతాయి.

त्रयमेवं भवेन्मिथ्या गुणत्रयविनिर्मितम्।

अस्य द्रष्टा गुणातीतो नित्यो ह्येकश्चिदात्मकः॥58॥

త్రయమేవం భవేన్మిథ్యా గుణత్రయవినిర్మితం.

అస్య ద్రష్టా గుణాతీతో నిత్యో హ్యేకశ్చిదాత్మకః..58..

ఈ మూడు స్థితులు సత్త్వ రజస్తమో గుణాల వల్ల ఉత్పన్న మైనందు వలన  అవి వాస్తవం కావు, అవి మిథ్యయే;  కానీ వాటికి సాక్షి భూతముగా వున్న ఆత్మ,  శాశ్వతమైనది, ఏకైకమైనది మరియు చైతన్య స్వరూపమైనది.

(Will Continue..)

Our mail ID : info@voiceofjagadguru.com

## సంధ్యా వందన మహిమ - గాయత్రీ జప మహిమ

### తం త్వౌపనిషదం పురుషం పృచ్ఛామి (బృహదారణ్యకోపనిషద్ 3.1.26)



----"ఉపనిషత్తు ద్వారా సత్యాన్ని తెలుసుకోవాలనుకుంటున్నాను". దీని ద్వారా వేదాంతం ద్వారా మాత్రమే ఆత్మ స్వరూపాన్ని స్పష్టంగా తెలుసుకోగలమని స్పష్టమవుతుంది.

---- వేదాలలో చెప్పబడిన వాటిని తెలుసుకోవాలంటే దానిని సరైన పద్ధతిలో నేర్చుకోవాలి. యజ్ఞోపవీతం ధరించని వారు వేదం నేర్చుకోవడానికి అర్హులు కారు అనేది నియమం. అలా అయితే, వేదం యొక్క చివరి భాగమైన వేదాంతాన్ని తెలుసుకోవడానికి వారికి ఎలా అర్హత ఉంటుంది? ఋషులు చెప్పిన వేదాలలోని శ్రుతులు ఉపనయనంతో పాటు గాయత్రీ మంత్రోపదేశం చేయాలని చెబుతున్నాయి. (కాబట్టి గాయత్రీ ఉపదేశం లేకుండా ఉపనయనం లేదని స్పష్టమవుతుంది. ఉపనయనం తర్వాత వేదాంతం నేర్చుకోవడానికి అర్హత లభిస్తుంది. వేదాంతంలో చెప్పినట్లుగా సత్యం (బ్రహ్మం) గ్రహించబడే వరకు సంసార సాగరం నుండి బయటపడలేము. గౌతమ సూత్రం ఇలా అంటుంది.....

ప్రాగుపనయనాత్కామచారః కామవాదః కామభక్షః .. (గౌతమధర్మసూత్ర 1.2.1) న బ్రహ్మాభివ్యాహారయేత్... (గౌతమధర్మశుత్ర 1.2.1)

----ఉపనయనానికి ముందు, తన ఇష్ట ప్రకారం ఏమైనా చేయవచ్చు. తన కోరిక మేరకు తినవచ్చు మరియు మాట్లాడవచ్చు. వేదాలను నేర్చుకోమని లేదా పఠించమని అతన్ని అడగకూడదు. గాయత్రీ ఉపదేశం పొందేటప్పుడు ఒక వ్యక్తికి తదుపరి జన్మ (పునర్జన్మ) లభిస్తుంది. ఇలా మనువు చెబుతాడు. (జగద్గురు శంకరాచార్య పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ అభినవ విద్యా తీర్థ మహాస్వామిజీ)


ఆచార్యస్త్వస్య యాం జాతిం విదధ్యాద్వేదపారగః . (మనుస్మృతి 2.148) తత్రాస్య మాతా సావిత్రీ పితా త్వాచార్య ఉచ్యతే .. (మనుస్మృతి 2.170)

----"వేదాలను చక్కగా తెలిసిన గురువు తన శిష్యుడికి బోధిస్తాడు. అతడు తండ్రి మరియు సావిత్రి (గాయత్రీ) శిష్యుడికి తల్లి." కాబట్టి త్రైవర్ణికులను 'ద్విజులు' (రెండుసార్లు జన్మించినవారు) అంటారు.

గాయత్రీ ఛందసాం మాతా (తైత్తిరీయ-ఆరణ్యక 10.34)


ఈ విధముగా "గాయత్రీ వేదములకు తల్లి" అని స్పష్టమవుతున్నది. .. (ఇంకా వున్నది).....Dec-2016/VJ/

Our mail ID : info@voiceofjagadguru.com



# Voice of Jagadguru


advaitam paramanandam — an e-magazine on advaita



## [శృంగేరి లేఖలు (Letters of Sringeri)]

**Source: Glory of the Guru – Compiled by Smt. S. Vijayalakshmi, Salem**

### గురు పాదుకల మహాత్మ్యం



ఆచార్యుల వారు, వారి విజయ యాత్రలో భాగంగా సేలం సందర్శించినప్పుడు నేను మధురైలోని నా నివాసానికి తాళం వేసి వారి దర్శనార్థం సేలం వచ్చాను. ఒక రోజు ఉదయం, ప్రభాత దర్శనం కోసం నేను శ్రీ మఠానికి బయలుదేరుతుండగా, మదురైలో మా ప్రక్క ఇంట్లో వున్న మీనన్ గారు ఫోన్ చేసి, మా ఇంట్లో దొంగలు పడ్డారని, వెనుక తలుపు బలవంతంగా తెరిచి వుందని, వెంటనే మదురైకి తిరిగి రావాలని చెప్పినారు.

నేను వెంటనే మదురైకి తిరిగి వెళ్ళాను పరిశీలించడానికి. నేను నా ఇత్తడి వస్తువులన్నింటినీ చెక్కతో చేసిన సొరుగులో పెట్టి వుంచాను. దొంగ దానిని బలవంతంగా తెరిచి చిన్న ఇత్తడి పళ్ళాలను మరియు టేప్ రికార్డర్‌ను తీసుకెళ్లాడు. అయినప్పటికీ అతను స్టీలు బీరువా తెరవడానికి ప్రయత్నించలేదు మరియు ఎంతో ఆశ్చర్యం ..

పరమ పావనమైన శ్రీ గురు పాదుకలను వుంచిన పెద్ద ఇత్తడి పళ్ళెం గాని, లేదా శ్రీచక్రమును వుంచిన వెండి పళ్ళెం గాని, బంగారు మంగళ సూత్రం తో అలంకరించబడిన శ్రీ రాజ రాజేశ్వరి యొక్క గంధపు విగ్రహాన్ని గానీ ముట్టుకోలేదు. ఇదంతా "గురు పాదుకా మహాత్మ్యం" వలన జరిగినది అని నేను గాఢంగా నమ్ముతున్నాను. ఈ అమూల్యమైన ఆస్తులను కాపాడింది శ్రీ గురు దేవుళ్ళ పాదుకలు కాక మరి ఇంకేమిటి? శ్రీ గురో పాహిమాం...

శ్రీ గురో పాహిమాం...పరమ దయాళో పాహిమాం...శృంగేరి జగద్గురో పాహిమాం...శ్రీ భారతీతీర్థ పాహిమాం.. శ్రీ విధుశేఖర భారతీ పాహిమాం....దాసోహం శృంగగిరి నాథ ...సర్వం శ్రీ గురు చరణారవిందార్పణమస్తు.
తెలుగు అనువాదము: శ్రీ భాస్కరానంద నాథ / #శిష్యకోటిశృంగేరి

Our mail ID : info@voiceofjagadguru.com

## దివ్యమైన అపూర్వ బాలల కథలు Stories of Divine Children

### దత్తాత్రేయుడు (దత్త).



దత్తాత్రేయుడు పురాణాలలో ప్రసిద్ధి చెందిన మహర్షి. అతడు అత్రి, అనసూయ దంపతులకు జన్మించాడు. దత్తాత్రేయుడు మహావిష్ణువు అవతారమని నమ్ముతారు. బ్రహ్మాండ పురాణంలో శ్రీ మహావిష్ణువు దత్తాత్రేయుడుగా ఎలా అవతరించాడనే కథ ఉంది. ఒకప్పుడు మాండవ్యడు అనే మహర్షి ఉండేవాడు. అతడు సమాధి స్థితి లో ఉండగా, ఒక రోజు కొంతమంది దొంగలు ఆ తట్టుగా వెళ్లారు. తన చుట్టూ జరుగుతున్న వాటి గురించి అతనికి ఏమీ తెలియదు. దొంగలను వెంబడిస్తున్న రాజు మనుష్యులు, రుషి వద్దకు వచ్చి దొంగల ముఠా గురించి అడిగారు. మాండవ్యుడు తన మౌనాన్ని భంగపరచకపోవడంతో, అతడు దొంగల ముఠా నాయకుడని వారు నిర్ధారణకు వచ్చారు. వారు అతనిని రాజు వద్దకు తీసుకువెళ్లారు మరియు రాజు మాండవ్యుడిని త్రిశూలం మీద కొరత వేయమని ఆదేశించాడు. రాజు మనుష్యులు అతనిని ఒక కొండ శిఖరానికి తీసుకు వెళ్ళి మాండవ్యున్ని త్రిశూలం మీద కొరత వేసినారు. త్రిశూలం చివర కొన మీద అతని శరీరాన్ని గుచ్చి కొరత వేసినారు. అతడు తీవ్రమైన బాధతో బాధపడుతున్నాడు. ఆ సమయంలో మహా పతివ్రత అయిన శీలవతి, తన భర్త ఉగ్రశ్రవసుని కోరిక మేరకు అతనిని తన భుజంపై మోసుకుని ఒక వేశ్య ఇంటికి వెళ్ళింది. వారు వెళుతున్నప్పుడు మార్గ మధ్యం లో మాండవ్యుడు అడ్డు తగిలినాడని, ఉగ్రశ్రవసుడు మాండవ్యుడిని తిట్టాడు; కోపంతో మాండవ్యుడు ఉగ్రశ్రవసుడిని సూర్యోదయానికి ముందే అతని తల పగిలి చనిపోతాడని శపించాడు. శీలవతి శాపం గురించి విన్నప్పుడు చాలా బాధపడింది మరియు 'రేపు సూర్యుడు ఉదయించడు' అని శపించింది. మరుసటి రోజు సూర్యుడు ఉదయించలేదు మరియు ప్రపంచంలో ప్రతిదీ తీవ్ర గందరగోళంలో, అరాచకంలో పడిపోయినది. దేవతలు కలవరపడ్డారు. వారు బ్రహ్మ వద్దకు వెళ్లారు. బ్రహ్మ ఇతరులతో కలిసి శివుడి వద్దకు వెళ్ళాడు మరియు శివుడు వారిని మహావిష్ణువు వద్దకు తీసుకువెళ్ళాడు. త్రిమూర్తులు దేవతలను ఆశీర్వదించారు మరియు సమస్య పరిష్కరించబడుతుందని మరియు భయపడవలసిన అవసరం లేదని చెప్పారు.

త్రిమూర్తులు అత్రి మహాముని యొక్క భార్య అయిన అనసూయ వద్దకు వెళ్ళి, శీలవతిని కలిసి, ఆమె శాపాన్ని వెనక్కు తీసుకొనేటట్లు గా సహాయం చేయమని కోరారు. అనసూయ మరియు త్రిమూర్తులు శీలవతిని సమీపించి, దయతో

కూడిన మరియు ఓదార్పునిచ్చే మాటలు పలికారు, సూర్యోదయం అయినప్పుడు ఆమె భర్త ఉగ్రశ్రవుడు మరణించడని వారు హామీ ఇచ్చారు. ఆమె తన శాపాన్ని వెనక్కి తీసుకుంది మరియు అంతా సాధారణ స్థితికి వచ్చింది.(Dec - 2016)

Our Website link : https://voiceofjagadguru.com/voj/

Telegram Channel : https://t.me/voiceofjagadguru

Instagram Channel: : https://www.instagram.com/

WhatsApp Community Channel: https://chat.whatsapp.com/Ly4wlaTu8Kc3sjjEYU8KGu

YouTube Channel : https://youtube.com/@jagad-guru-channel?si=brkLFqiz8sZJ6UlI

Facebook link : https://www.facebook.com/share/1Du5xkve4e/

| Editorial Board | | |
|---|---|---|
| Sri P A Murali | Hon' Advisor | Administrator & CEO, Sri Sringeri Mutt & It's Properties, Sringerī |
| Sri S N Krishnamurthy | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| Sri Tangirala Shiva Kumara Sharma | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| B. Vijaya Anand<br>——————————————<br>B Srimathi Veeramani | Web Director<br>————————<br>Web Asst.Director & Chief Editor | Coimbatore<br>——————————————————————————<br>Tirunelveli |
| K M Kasiviswanathan | Hon' Editor | Tirunelveli |
| Sri Bhaskarananda Natha | Writer/Translator | Nellore |

Our mail ID : info@voiceofjagadguru.com